# గిరిజన పక్షపాతి సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్‌కే గిరిజనుల మద్దతు
- ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 27: గిరిజనుల పక్షపాతి సీఎం కేసీఆర్ ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కే తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్‌ను ఎలా పూజిస్తామో సేవాలాల్‌తోపాటు కేసీఆర్‌ను అలానే గిరిజనులు పూజిస్తారని అన్నారు. బడుగు, బలహీనవర్గాల నేత నోముల భగత్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి గిరిజనులంతా సిద్ధంగా ఉన్నామన్నారు.



మాట్లాడుతున్న ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబారావునాయక్

### గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు...

గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అని ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంగోతు భగవాన్‌నాయక్ అన్నారు. రాష్ట్రంలో అనేక పార్టీలు అధికారంలో ఉండి కూడా గిరిజనులను పట్టించుకోలేదని, కాని సీఎం కేసీఆర్ గిరిజనులకు అండగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కు గిరిజనులమంతా పూర్తిగా మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యభాష్య నాయక్, సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు భిక్షానాయక్, పెద్దవూర మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్యానాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలున్నారు.



నిడమనూరు: మాట్లాడుతున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

### బీఆర్ఎస్‌కు టీఎమ్మార్పీఎస్ మద్దతు

నిడమనూరు: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం నియోజకవర్గ నాయకుడు గన్నెపాక లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షుడు బొజ్జ యేసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన సీఎం కేసీఆర్ రుణం తీర్చుకునేందుకు టీఎమ్మార్పీఎస్ శ్రేణులు బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ గెలుపునకు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. దర్శనం వెంకన్న, నర్సింహ్మా, జేరిపోతుల సురేష్, బాషిపాక నరేష్, జేరిపోతుల సురేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

# సబ్బండ వర్గాలు ఏకమై భగత్‌ను గెలిపించుకోవాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

హాలియా, నవంబర్ 27: నియోజకవర్గంలోని సబ్బండ వర్గాలు పార్టీలకు అతీతంగా ఏకమై ఎమ్మెల్యే భగత్‌కుమార్ గెలుపుకోసం కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. సోమవారం హాలియాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భగత్‌కుమార్‌కు బీసీ సంక్షేమ సంఘం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం పేదవర్గాల గడ్డ అని అన్నారు. ఇక్కడ నూటికి 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రకుల పేదలే ఉన్నారని తెలిపారు. జానారెడ్డి పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. జానారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులకు అధికార కాంక్ష తప్ప బడుగు వర్గాలకు సేవ చేయాలనే భావన వారిలో లేదు అన్నారు. 40 ఏండ్ల కాలంలో జానారెడ్డి చేయలేని పనులను కూడా ఎమ్మెల్యే భగత్‌కుమార్ రెండున్నరేండ్లలోనే పూర్తి చేశాడని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. బీసీల్లో ఐక్యత లేదని, వాళ్లకు ఇచ్చిన సీట్లనే వాళ్లు గెలిపించుకుంటలేరనే అపవాదు బీసీలపై ఉందన్నారు. ఈ అపవాదును తొలగించే విధంగా బీసీలంతా పార్టీలకు అతీతంగా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు ఇస్తే గెలవరనే అభిప్రాయం నుంచి బీసీలకు ఇస్తేనే గెలుస్తాం అనే అభిప్రాయానికి అన్ని పార్టీల నాయకులు వచ్చే విధంగా మనమనందరం కలసికట్టుగా ఉండి భగత్‌కుమార్‌ను గెలిపించుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘ నాయకులు పోదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, ఇతర జిల్లా బీసీ సంఘ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌తోనే దేవరకొండ అభివృద్ధి

- టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు

దేవరకొండ, నవంబర్ 27: 2009 నుండి 2014 వరకు దేవరకొండ ఓ ఎడారిగా ఉన్న నియోజకవర్గం.. దాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌దే అని టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్‌కుమార్, అశోక్‌కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను మరోసారి గెలిపించాలని వారు కోరారు. నియోజకవర్గం పచ్చగా మారిందంటే బీఆర్ఎస్ ప్రభుత్వ కృషియే అని వారు గుర్తుచేశారు. ఈసమావేశంలో ఓయూ జేఏసీ నాయకులు శ్రీనివాస్, మేకల రవి, వేముల రాజు , బొడ్డుపల్లి కృష్ణ, విద్యార్థి సంఘం నాయకులు తదితరులున్నారు.

### బీఆర్ఎస్‌ను ఆదరించాలి

దేవరకొండరూరల్: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపిద్దామని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం తూర్పుపల్లిలో జడ్పీటీసీ సహహాదారు మారుపాకల సురేష్‌గౌడ్, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచ్ నిర్మల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడల్ వీవీ ప్యాట్‌లలో కారు గుర్తును చూపుతూ ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెసోళ్ల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు రేణుగౌడ్, మహేష్ తదితరుల్లున్నారు.



దేవరకొండ: ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు మద్దతు తెలుపుతున్న టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ విద్యార్థి విభాగం నాయకులు



తూర్పుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 27: రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చెప్పారు. సోమవారం మండలంలోని బద్యాతండాకు చెందిన 20 కుటుంబాలు, పట్టణంలోని 17వ వార్డులో 50 కుటుంబాలు, నేరేడుగొమ్ము మండలంలోని గుర్రపుతండాకు చెందిన 10 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే కేసీఆర్ మూడో సారి సీఎం కావాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్యానాయక్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు తదితరులున్నారు.

## ప్రజల కోసం పని చేసే వ్యక్తి ఎమ్మెల్యే భగత్

నందికొండ, నవంబర్ 27: ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పని చేసే వ్యక్తి ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అని ఎమ్మెల్యే సతీమణి భవాని అన్నారు. సోమవారం నందికొండ మున్సిపాలిటీ వైస్‌చైర్‌పర్సన్ కర్న అనుషారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నరేండ్లలో నియోజకవర్గంలో గతంలో ఎవరు చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే నోముల భగత్ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, వైస్ చైర్మన్ మందరపు వీర్, రాష్ట్ర నాయకులు కర్న బ్రహ్మానందరెడ్డి, కౌన్సిలర్ రమేష్‌జీ, నాయకులు సైదులు, కొండలు, అమ్మోరయ్య, కోదండం, హైమవతి పాల్గొన్నారు.



పైలాన్‌కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని

## భగత్ గెలువాలని గోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు

గుర్రంపోడ్: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలువాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి మండలంలోని కొప్పోలు రామాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు. ఎన్ఆర్ఐ నర్సింహరావు, శ్రీనివాస్‌రెడ్డి, బలరాములు, దామోదర్, కృష్ణగౌడ్ ఉన్నారు.



కొప్పోలు రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోపాల్‌రెడ్డి, నాయకులు

## నేడు ప్రచారం బంద్

- కలెక్టర్ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు

నల్లగొండ, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అభ్యర్థులు వారి ప్రతినిధులు మంగళవారం సాయంత్రం 5 గంటల తర్వాత ప్రచారం బంద్ చేయాలని కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్పీ అపూర్వరావుతో కలిసి సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాయంత్రం 5గంటల తర్వాత నుంచి ఎన్నికల వరకు ఐదుగురుకు మించకుండా ఇంటింటి ప్రచారం చేసుకోవచ్చని తెలిపారు. ఆ సమయంలో ఐదుగురుకు మించకుండా, మైకుల శబ్దం లేకుండా చూడాలని.. ఒక వేళ మైకులు వాడినా.. ఐదుగురుకు మించి ప్రచారం చేసినా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ నెల 30న ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉండనున్నందున ఆ సమయంలో ఎక్కడైనా అంతకు మించి ఉండకూడదన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, పక్కన ఎస్పీ అపూర్వరావు